ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 17-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 319, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

నిబద్ధతతోనే గుర్తింపు

అధికారులు ఏసీ గదులకే పరిమితం అవుతున్నారు

వారి పనితీరుపై ఏమాత్రం సంతృప్తిగా లేను..

సమాజానికి ఇది మంచిది కాదు.. ఐఏఎస్ అధికారులు మంచి, చెడు చెప్పాలి

ప్రజల వద్దకు వెళ్తేనే సమస్యలు తెలుస్తాయి.. మాజీ ఐఏఎస్ పుస్తకావిష్కరణలో సీఎం



హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజాకలం ప్రతినిధి): ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అ?ధికారులు మంచీ చెడులపై సలహా చెప్పేవిధంగా ఉండాలని, రాజకీయ నేతలు ఇస్తున్న ఆదేశాల్లో తప్పొప్పులను ఎత్తి చూపాలని అన్నారు. కానీ, నేటి అధికారుల్లో ఈ వైఖరి కరువైందని, ఒక త ప్పు చేయమంటే.. మూడు తప్పులు చేద్దామనే అధికారులను చూస్తున్నానని వ్యాఖ్యానించారు. సమాజానికి ఇది మంచిది కాదన్నారు. ఆదివారం మాజీ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణనాయుడు రచించిన 'లైఫ్ ఆఫ్ ఎ కర్మయోగి' పుస్తకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

తరువాయి 2వ పేజీలో...

కేంద్ర మంత్రిగా ఏం చేశానో చర్చకు సిద్ధం

రాష్ట్రానికి రూ.10లక్షల కోట్లు ఇచ్చాం

మరో రూ.10 లక్షల కోట్ల రుణ సాయం

నాసిరకం ఉక్కు వల్లే బయ్యారంలో.. ఫ్యాక్టరీ పెట్టలేదు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

వరంగల్, ఫిబ్రవరి 16 (ప్రజాకలం ప్రతినిధి): 'కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర మంత్రిగా తెలంగాణ అభివృద్ధికి రూ. 10లక్షల కోట్లు తీసుకువచ్చాను. మరో రూ. 10లక్షల కోట్ల రుణాలను రాష్ట్రానికి ఇప్పించాను. కేంద్ర మంత్రిగా ఏం చేయలేదని చెప్పే వాళ్లు దమ్ముంటే బహిరంగ చర్చ పెట్టండి.. నేను సిద్ధంగా ఉన్నా..' అని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సవాల్ చేశారు. ఆదివారం హనుమకొండలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఫ్యాక్టరీని ప్రారంభించాం. రూ. 816కోట్లతో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించాం.

తరువాయి 2వ పేజీలో...

అత్యధిక అప్పులు చేసిన.. మీరా మమ్మల్ని అనేది?

- రూ.125 లక్షల కోట్లు ఏం చేశారో.. మోదీ చెప్పాలి
- నిర్మలా సీతారామన్‌కు కేటీఆర్ బహిరంగలేఖ

హైదరాబాద్, పిబ్రవరి 16 : "బీఆర్ఎస్ పదేళ్ల పాలన తర్వాత కూడా తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రమే..! దేశచరిత్రలో అత్యధిక అప్పులు చేసిన మీరా(బీజేపీ).. మమ్మల్ని అనేది?" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రశ్నించారు. అప్పులను, మిగులు బడ్జెట్‌తో ముడిపెట్టడం సమంజసం కాదన్నారు. ఈ మేరకు నిర్మలా సీతారామన్‌కు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. రాజ్యసభలో నిర్మల చేసిన వ్యాఖ్యలపై ఆయన అభ్యతరం వ్యక్తం చేశారు. "బీఆర్ఎస్ హయాంలో.. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి లోబడి చేసిన అప్పును తప్పుగా చూపించే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ ఏర్పడిన సమయంలోనూ రాష్ట్రానికి దాదాపు రూ.70 వేల కోట్ల అప్పు ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. పదేళ్ల తర్వాత కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రంగానే తెలంగాణను కాంగ్రెసకు అప్పజెప్పాం. చేసిన అప్పులతో ప్రజల దశాబ్దాల కష్టాలను తీర్చాం. రాష్ట్రంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను ఉపయోగించాం" అని ఆ లేఖలో వెల్లడించారు. గడిచిన పదేళ్లలో మోదీ సర్కారు రూ.125 లక్షల కోట్ల మేర అప్పు చేసిందని, దాంతో ఏం చేశారో చెప్పాలని నిర్మలను నిలదీశారు. కేంద్రం చేసిన అప్పులన్నీ కార్పోరేట్ల లక్షల కోట్ల రుణాల మాఫీ కోసమేనని ఆరోపించారు. "స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 14 మంది ప్రధానులు.. 65 ఏళ్లలో 56 లక్షలకోట్లు అప్పుచ్చేస్త.. మోదీ గడిచిన పదేళ్లలోనే రూ.125లక్షల కోట్ల చేశారు. బీజేపీకి అప్పులపై మాట్లాడే నైతిక హక్కు లేదు" అని వ్యాఖ్యానించారు. అటు కేంద్రబడ్జెట్‌లో, ఇటు రైల్వే కేటాయింపుల్లో బీజేపీ సవతి ప్రేమ కనబరుస్తోందని, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బీజేపీని ప్రజలు క్షమించరన్నారు ఇక, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడటం దారుణమని, రాష్ట్రానికి మీరిచ్చే బహుమానం ఈ అవమానాలేనా?" అని కేటీఆర్

ప్రశ్నించారు.కేంద్రబడ్జెట్‌లోపసుపుబోర్డుకు ఒక్కపైసా కూడా కేటాయించకపోవడం దారుణమన్నారు.

గురుకులాలు నిర్వీర్యం

గురుకుల విద్యాసంస్థలను రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేస్తోందని, కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్, ఇతర కారణాలతో మరణించినా.. కాంగ్రెస్ సర్కార్‌లో కనీసం చలనంలేదన్నారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కనీస పరామర్శ లేకపోగా.. అంత్యక్రియలకు పరామర్శకు వెళ్లే ప్రతిపక్షంపై ఈ ప్రభుత్వం నిర్బంధ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.

డిస్కమ్‌ల నష్టాలు తడిసిమోపెడు!

2023-24నాటికి రూ.67,276 కోట్లకు చేరిక

విద్యుత్ కొనేందుకు అధికంగా ఖర్చు చేయడమే కారణం

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్)ల నష్టాలు తడిసిమోపెడవుతున్నాయి. 2023-24 సంవత్సరంనాటికి రాష్ట్రంలోని రెండు డిస్కమ్‌ల నష్టాలు రూ.67,276 కోట్లకు చేరడమే ఇందుకు తార్కాణం. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ)కి 2025-26 సంవత్సరానికి సంబంధించి ఇటీవల తాము సమర్పించినడిస్ట్రిబ్యూషన్ బిజినెస్, వీలింగ్ టారిఫ్ ప్రతిపాదనలపై వచ్చిన అభ్యంతరాలకు వివరణ ఇస్తూ ఈ వి వరాలను డిస్కమ్‌లు వెల్లడించాయి. ఇందులో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపి ణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) నష్టాలు రూ.47,239.15 కోట్లున్నాయి. ఈ సంస్థ 2023-24లో రూ.4,909.53 కోట్ల నికర నష్టాలను మూటగట్టుకుంది.

ఇక ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్) నష్టాలు 2023-24నాటికి రూ.20,036.92 కోట్లకు పెరిగాయి. 2023-24లో ఈ సంస్థ రూ.1,441.18 కోట్ల నికర నష్టాలను నమోదు చేసుకుంది. 2023-24లో రెండు డిస్కమ్‌ల నష్టాలు కలిపితే రూ.6,350.71 కోట్లుగా ఉన్నాయి. వినియోదారులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు విద్యుత్ కొనుగోళ్లకు అధిక వ్యయం చేయడం మూలంగానే ఈ మేరకు నష్టాలను చవిచూడాల్సి వచ్చినట్టు రెండు డిస్కమ్‌లు స్పష్టంచేశాయి. వివిధ గ్రాంట్లు, పథకాల కింద ప్రభుత్వం అదనపు సహాయాన్ని అందిస్తే నష్టాల నుంచి బయటపడతామని టీజీఎన్పీడీసీఎల్ పేర్కొంది.

నిరుద్యోగుల పక్షాన పోరాడాం

కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు ఆ చరిత్ర లేదు

కాంగ్రెసకు దమ్ముంటే స్థానిక ఎన్నికలు పెట్టాలి

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సంజయ్

కరీంనగర్ ఫిబ్రవరి 16 (ప్రజాకలం ప్రతినిధి): నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాడి తాము లాఠీ దెబ్బలు తిన్నామని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు నిరుద్యోగుల పక్షాన ఉద్యమాలు చేసిన చరిత్ర లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏనాడైనా నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయు పక్షాన పోరాటం చేశారా.? అని ప్రశ్నించారు. ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో సంజయ్ మాట్లాడారు. ప్రజా సమస్యలపై సోషల్ మీడియాలో పోస్టులు చేసిన బీజేపీ కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేసులుపెట్టి వేధిస్తున్నాయని మండిపడ్డారు.

తరువాయి 2వ పేజీలో...

తెలంగాణ నీటి ప్రయోజనాలకు

ఏపీ గండి

కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోంది: హరీశ్ రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 16 : తెలంగాణ నీటి ప్రయోజనాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గండికొడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండటం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కృష్ణా జలాలను ఏపీ అడ్డూఅదుపూ లేకుండా తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఏం చేస్తున్నారని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన ప్రశ్నించారు. 'మూడు నెలలుగా నాగార్జునసాగర్ కుడి కాలువనుంచి రోజుకు 10వేల క్యూసెక్కులను ఏపీ తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? 646 టీఎంసీలు తరలిస్తే ఎందుకు నోరుమెదపడం లేదు?' అని ఆయన నిలదీశారు. సాగర్ ఆనకట్ట కేంద్ర బలగాల ఆధీనంలో ఉందని, వారి పర్యవేక్షణలో మాత్రమే నీటిని విడుదల చేసుకోవాల్సి ఉన్నప్పటికీ ఏపీ మాత్రం ఇష్టారాజ్యంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు.

సాగర్ స్పిల్‌వే మరమ్మతులకు శాశ్వత ఏర్పాట్లు

అటూ ఇటూ కదిలే తరహా క్రేన్లకు నీటిపారుదల టెండర్లు - మార్చి 7లోగా ఆన్‌లైన్‌లో దాఖలుకు గడువు

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 16 : నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్‌వే మరమ్మతులకు అటూ ఇటూ కదిలే తరహా క్రేన్‌ను ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఆదివారం టెండర్ నోటిఫికేషన్ విడుదలైంది. అంతర్జాతీయ కంపెనీల నుంచి టెండర్లు ఆహ్వానించారు. మార్చి 7వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా ఆన్‌లైన్‌లో టెండర్లు వేయాలని ప్రాజెక్టు ఎస్ఈ శ్రీధర్‌రావు కోరారు. అంతర్జాతీయ కంపెనీలకు చెందిన కాంట్రాక్టర్లు స్వయంగా సాగర్ ప్రాజెక్ట్ స్పిల్‌వేను సందర్శించి, మరమ్మతులకు ఎటువంటి క్రేన్ ఉపయోగపడుతుందో చూసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు సాగర్ ప్రాజెక్టు స్పిల్‌వే గుంతలను పూడ్చేందుకు టెండర్లను పిలుస్తున్నారు. ఆ తర్వాత స్పిల్‌వే ముందు భాగంలో రోడ్డు వేయడం, నీటిని ఎత్తిపోయడం వంటి పనులు చేపడుతున్నారు. దీంతో మరమ్మతు పనులు ఆలస్యమవుతున్నాయి. ఇకనుంచి అలా జరగకుండా ఉండేందుకు శాశ్వతంగా కదిలే క్రేన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు

రాయికల్ ఫిబ్రవరి 16 (ప్రజా కలం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా జన్నారంలో జరిగిన లయన్స్ క్లబ్ రీజన్ మీట్ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ భాగంలో భాగంగా కుంభమేళ విశిష్టతను ప్రదర్శించిన రాయికల్ లయన్స్ క్లబ్ కు ఉత్తమ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు ను రీజన్ చైర్ పర్సన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ అందుకున్నారు. ఉత్తమ కార్యదర్శి,కోశాధికారిగా కడకుంట్ల నరేష్,కట్ల నర్సయ్య,ఉత్తమ లయన్ దంపతులుగా మ్యాకల అనురాధ రమేష్ అవార్డులను అందుకున్నారు. 2024 -25 సంవత్సర లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలక్షు గుర్తింపుగా అవార్డులు పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ సభ్యులు దాసరి గంగాధర్,కొమ్ముల ఆది రెడ్డి, వాసం ప్రసాద్,బొమ్మకంటి నవీన్,గంట్యాల ప్రవీణ్,కొత్తపెల్లి రంజిత్, వాసం స్వామి,ఆడేపు రాంప్రసాద్,ఎర్ర సుమన్,పారిపెల్లి శివ ప్రసాద్, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సాయినాథ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మేడిపల్లి ఫిబ్రవరి 16(ప్రజా కలాం ప్రతినిధి)
మెడిపెల్లి మండలం కట్లకుంట గ్రామంలో ఆదివారం రోజున జగిత్యాల లోని ప్రముఖ సాయినాథ్ క్రిటికల్ కేర్ హాస్పిటల్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో డాక్టర్ మహేంద్ర నాథ్ గారి ఆధ్వర్యంలో కట్లకుంట గ్రామంలో బస్ స్టాండ్ (కచిరి) వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని సుమారు 200 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే మెరుగైన వైద్యం కోసం జామిగద్దె ప్రాతంలోని సాయినాథ్ హాస్పిటల్ కి ఎప్పుడైన రావచ్చు అని డాక్టర్ మహేంద్ర నాథ్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్.ఎం.పి వైద్యులు జగదీశ్వర్ రెడ్డి,రమేష్,ప్రసాద్ మజీద్, మరియు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు

మనోవరి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మేడిపల్లి ఫిబ్రవరి 16 (ప్రజా కలం ప్రతినిధి)
మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో కోరుట్ల మనోవరి హాస్పిటల్ డా..ఇంద్రనీల్, డా" గీతా ఇంద్రనీల్ వారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద ఉచిత వైద్య శిభిరం నిర్వహించరు .ఇందులో భాగంగా సుమారు 200 మంది కి BMD (ఎముకల సాంద్రత పరీక్ష),షుగర్ పరీక్ష, బీపీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అలాగే మెరుగైన వైద్యం కోసం కోరుట్ల లోని మనోవరి ఎప్పుడైనా రావచ్చు అని డా. ఇంద్రనీల్, గీత అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ కాచర్ల సురేష్,' ఆర్.ఎం.పి మురళి, రమేష్, చక్రధర్ గ్రామస్తులు యువకులు మరియు హాస్పిటల్ సిబ్బంది జనార్దన్, శశి, మణికంఠ పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడిన వ్యక్తికి రిమాండ్

రుద్రంగి, ఫిబ్రవరి 16,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపిన వివరాల ప్రకారం మాకు వచ్చిన సమాచారం మేరకు రుద్రంగి గ్రామంలోని నేవూరిపల్లి బస్ స్టాండ్ వద్ద గంగాధర గ్రామానికి చెందిన పొత్తూరి అలియాస్ సముద్రాల రాకేష్ అలియాస్ రాఖి అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్ద ఉన్న గంజాయిని పంచనామా ద్వారా సీజ్ చేసి, కేసు నమోదు చేయగా, తదుపరి విచారణ చేపట్టిన చందూర్తి సీఐ వెంకటేశ్వర్లు నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారని ఎస్ఐ తెలిపారు. గంజాయి కల్గి ఉండటము, రవాణా చేయటం, త్రాగటం, అమ్ముట చట్టరీత్యా నేరమని, ఎవరైనా ఈ నేరాలకు పాల్పడినట్లయితే వారి పై ఎన్డీపిఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా గంజాయి గురించి సమాచారం తెలిసినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు.

చిన్నారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన భూక్యా సురేష్ నాయక్

పాలేరు ఫిబ్రవరి 16(ప్రజా కలం న్యూస్) పాలేరు ఎదులాపురం మున్సిపాలిటీ,రాజీవ్ గృహకల్ప కి చెందిన గఫార్ జాస్మిన్ ల కుమారుడు అబ్దుల్ .రెహమాన్ అనారోగ్యం తో ఖమ్మం లోని ఆర్కా హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి ఆస్పత్రికి వెళ్లి రెహమాన్ ను పరామర్శించి వారి కి ఆర్థిక సాహాయం అందించారు. వారికి మరియు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నగేష్,పుల్లారావు, డి జే పాషా,యాకూబ్,సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతోనే గుర్తింపు

మొదటి పేజీ తరువాయి...

ప్రస్తుత అధికారుల వ్యవహారశైలి పట్ల తాను ఏమాత్రం సంతోషంగా లేనన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం మానేశారని, ఏసీ అనేది జబ్బేమోననిపిస్తోందని అన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లినప్పుడే ప్రజా సమస్యలు అర్థమవుతాయని, ఆఫీసుల్లో కూర్చుంటే ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రారంభమైన తన రాజకీయ పయనంలో చాలావరకు ప్రతిపక్షంలోనే ఉన్నానని, అప్పట్లో జిల్లా కలెక్టర్లు మారుమూల ప్రాంతాల్లో పర్యటించి ఆయా గ్రామాల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారని తెలిపారు. ఇప్పటికీ తాను గ్రామాలకు వెళ్లినప్పుడు.. ఎప్పుడో 20 ఏళ్ల క్రితం తమ గ్రామానికి వచ్చిన కలెక్టర్ గురించి అక్కడి ప్రజలు గుర్తు చేస్తుంటారని చెప్పారు. దీనిని బట్టి నాటి అధికారులు ప్రజలతో ఎలా ఉన్నారో, ఎలాంటి ముద్ర వేసుకున్నారో నేటి అధికారులు తెలుసుకోవాలని సూచించారు. గతంలో అధికారులు.. రాజకీయ నాయకులు ఏదైనా విషయాన్ని ప్రస్తావించినప్పుడు అందులోని లోటుపాట్లను, దాని వల్ల వచ్చే నష్టాన్ని చెప్పేవారని సీఎం రేవంత్ అన్నారు. చట్టవిరుద్ధంగా వెళితే భవిష్యత్తులో తలెత్తే సమస్యను వివరించేవారని, నాయకులను అప్రమత్తం చేస్తూ.. జరగబోయే పరిణామాలను గుర్తుచేసే వారని తెలిపారు. కానీ, ఈ రోజుల్లో అలా చెప్పడం తగ్గిపోయిందన్నారు. "ఇందుకు కారణమేంటో నాకు తెలియదు. కానీ, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్‌ను సంతోష పెట్టాలనో లేక తనకు తాను సంతోషపడాలనో.. రాజకీయ నాయకులు తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్నీ అమలు చేస్తున్నారని అనుకుంటున్నా" అని రేవంత్ అన్నారు. ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ, వారి చదువు, అనుభవం వేర్వేరు కావచ్చునని, ఏమీ చదువుకోని వారికి విద్యాశాఖను కూడా ఇవ్వవచ్చని, పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ జాబ్‌కు, వారి చదువుకు ఏమాత్రం సంబంధం ఉండదని పేర్కొన్నారు. అందుకే తమకు అవగాహన కల్పించడానికి సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ప్రకారం అధికారులు అవసరమవుతారని తెలిపారు. వారు ఏ ఫైలు వచ్చినా.. అందులోని తప్పొప్పులను తమకు వివరించాలని అన్నారు.

అలాంటి వారికి తప్పక గుర్తింపు ఉంటుంది..

నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని సీఎం పేర్కొన్నారు. పేదలకు సాయం చేయాలన్న ఆలోచన అధికారులకు ఉండాలని, అలాంటివారే ప్రజల మనసులో నిలిచిపోతారని చెప్పారు. ఆ దిశగా రాష్ట్రంలోని అధికారులు దృష్టి సారించాలని తాను కోరుకుంటున్నానన్నారు. కలెక్టర్లు, ఎస్పీలను తరచూ మాజీ అధికారులతో సదస్సుల ద్వారా కలుసుకునే అవకాశం కల్పించాలని సీఏస్ శాంతికుమారికి సూచించారు. గోపాలకృష్ణనాయుడు తన ఆరు దశాబ్దాల అనుభవాన్ని గ్రంథ రూపంలో నిక్షిప్తం చేయడం పెద్ద టాస్క్ అని ప్రశంసించారు. దేన్నయినా కొనవచ్చునని, అనుభవాన్ని మాత్రం కొనలేమని పేర్కొన్నారు. సివిల్ సర్వెంటరికీ ఈ పుస్తకం దిక్సూచిగా ఉంటుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శంకరన్, మన్మోహన్‌సింగ్, శేషన్‌లను గుర్తుకుతెచ్చుకోవాలని సీఎం సూచించారు. నిబద్ధతతో పనిచేసిన గొప్ప అ?ధికారి శంకరన్ కాగా, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేసిన వ్యక్తి శేషన్ అని అన్నారు. దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మన్మోహన్‌సింగ్ అని కొనియాడారు. అలాంటి సివిల్ సర్వెంట్ల అనుభవాల నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు.

నిరుద్యోగుల పక్షాన పోరాడాం

మొదటి పేజీ తరువాయి...

తాము గ్రూప్-1 అభ్యర్థుల పక్షాన పోరాడితే.. తమ మధ్య చేరి విధ్వంసం సృష్టించాలని బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని వెల్లడించారు. ప్రతి నెల 1న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాలు రావాలని పోరాడామని తెలిపారు. 317 జీవో దీక్ష నిర్వహిస్తే.. తన కార్యాలయ గేట్లను గ్యాస్‌కట్టర్లతో కోశారని తెలిపారు. తన ఆఫీసును జేసీబీతో కూల్చాలని కేసీఆర్ పోలీస్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. అయినా ఏనాడూ భయపడలేదని, పోరాటాన్ని విరమించలేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు ప్రతి పనికి 14 నుంచి 18 శాతం కమీషన్ అడుగుతున్నారని సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాం డ్ చేశారు. గ్యారెంటీలు, హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చే రాజకీయాలు చేస్తున్న కాం గ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను గల్లా పట్టి నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సంజయ్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే సత్వరం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ చేశారు. ఓటమి భయంతోనే సర్కారు వెనకడగు వేస్తోందని అన్నారు. పంచాయతీలకు సర్పంచ్‌లు లేకపోతే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావన్న సంగతి తెలిసి కూడా ఎన్నికలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తో

బీసీ కులగణనకు వ్యతిరేకం కాదు: ఈటల

బీసీ కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని, ఆ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడానికి బీజేపీ సిద్ధంగా ఉందని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. బీసీ కులగణనను చట్టబద్ధత కలిగిన సంస్థలతో చేయించి, దానికి అసెంబ్లీలో చట్టం చేస్తే, 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ బీజేపీ కార్యాలయంలో, భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆదివారం ఈటల మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనను విస్మరించి.. ఢిల్లీ పెద్దల మెప్పు పొందడానికి డబ్బు సంచులతో వెళ్లి.. వారి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని విమర్శించారు.

ప్రజల దృష్టిని మరల్చేందుకు సీఎం రేవంత్ యత్నం: లక్ష్మణ్

అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా.. హామీలను అమలు చేయకుండా.. ప్రజల దృష్టిని మరల్చేందుకు మూడు నెలలకోసారి సీఎం రేవంత్‌రెడ్డి ఏదో ఒక అంశాన్ని తెరపైకి తెస్తున్నారని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. మొన్నటిదాకా హైడ్రా, మూసీ ప్రక్షాళన, ఇప్పుడు బీసీ కులగణన పేరుతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం నిజామాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. ఓట్ల కోసమే ముస్లింలను బీసీ జాబితాలో చేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. బీసీల హక్కులు, రిజర్వేషన్లను ముస్లింలకు అప్పజెప్పేందుకు రాహుల్‌గాంధీ సూచనతో రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ముస్లింలను చేర్చిన బీసీ బిల్లును కేంద్రానికి ఎలా పంపుతారని ప్రశ్నించారు. కేవలం బీసీల రిజర్వేషన్ల బిల్లును పంపితే కేంద్రంతో మాట్లాడి ఆమోదించేలా చూస్తామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎంపీ అర్వింద్ అన్నారు. ఉత్తర తెలంగాణలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు లేకపోవడమే అందుకు నిదర్శనమన్నారు.

కేంద్ర మంత్రిగా ఏం చేశానో

చర్చకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి...

రూ.1.35లక్షల కోట్లతో రాష్ట్రంలో జాతీయ రహదారులను నిర్మించాం. మరో రూ.80వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ కోసం రూ.7,500కోట్లు వెచ్చించాం. ట్రైబల్ వర్సిటీ కోసం 1,000కోట్లు ఇచ్చాం. ఇలా పదేళ్లలో అనేక అభివృద్ధి పనులకు కేంద్రం నిధులు ఇచ్చింది. బయ్యారంలో నాసిరకం ఉక్కు ఉండటం వల్లే ఫ్యాక్టరీ పెట్టలేకపోయాం. కేంద్రం ఫ్యాక్టరీ పెట్టకుంటే తామే.. పెడతామని 2018 ఎన్నికల్లో చెప్పిన కేసీఆర్.. ఆ పని ఎందుకు చేయలేదో చెప్పాలి..?" అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

తప్పుల తడకగా కులగణన..

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనను బీజేపీ సమర్థిస్తుందని కిషన్‌రెడ్డి తెలిపారు. అయితే పూర్తి స్థాయిలో కులగణన చేయలేదని, కులగణన మొత్తం తప్పుల తడకగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ ఒక్క బీసీ సంఘం కూడా కులగణనను సమర్థించటం లేదని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌పై మొదట రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో బీసీ గణన పూర్తి చేసి, బీసీ సంఘాలను ఒప్పించి కేంద్రానికి బిల్లు పంపిస్తే, దాని ఆమోదానికి ప్రధానిని ఒప్పిస్తామని తెలిపారు. మోదీ కులంపై మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి.. ముందు రాహుల్‌గాంధీ కులం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఏడాదిలోనే కాంగ్రెసపై తీవ్ర వ్యతిరేకత..

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయటం లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, పట్టభద్రులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. పదేళ్లలో బీఆర్ఎసపైన వచ్చిన వ్యతిరేకత.. 12 నెలల్లోనే కాంగ్రెసపై వచ్చిందన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతీవారం ఏదో ఒక సమస్యను తెరపైకి తెచ్చి ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రతీవారం ఢిల్లీకి వెళ్లి హాజరు వేసుకునే సీఎం దేశంలో ఒక్క రేవంత్‌రెడ్డేనని విమర్శించారు. తెలంగాణలో జరుగుతున్న రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకుంటామని కిషన్‌రెడ్డి తెలిపారు.

దశదిన కర్మకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు

మంగపేట ఫిబ్రవరి 16(ప్రజా కలం ప్రతినిధి) మంగపేట మండలం పాలయిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతు సొసైటి చైర్మన్ తోట రమేష్ చిన్న తాత అయిన తోట సత్యం దశదిన కర్మలకు బిఆర్ఎస్ పార్టీ నుంచి హాజరై తోట సత్యం చిత్ర పటానికి పూల మాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ సొసైటీ డైరెక్టర్లు అచ్చ సత్యనారాయణ, సిద్ధంశెట్టి లక్ష్మణరావు, కొమరం బాబురావు మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య సుధాకర్ రెడ్డి దంతనపల్లి నరేందర్ తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ తిమ్మంపేట గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి,ఫిబ్రవరి 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) 2025: స్థానిక సిరి ఫంక్షన్ హాల్ లో దుద్దిళ్ళ శ్రీపాద రావు మెమోరియల్ 4వ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ ఘనంగా జరిగింది. ఈ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు సత్తా చాటారు. పి.సహస్ర గోల్డ్ మెడల్,సాన్వి జశ్వి సిల్వర్ మెడల్, సాధ్వి,వశిష్ఠ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. విజేతలకు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్,ఇండియా చీఫ్ రవీందర్ కుమార్,టోర్నమెంట్ కమిటీ చైర్మన్ వెంకటేష్,వరల్డ్ కరాటే ఫెడరేషన్ రిఫరీ విజయ్ కుమార్,సీనియర్ మాస్టర్ మొండయ్య, సంపత్ కుమార్ చేతుల మీదుగా పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని,ముఖ్యంగా మహిళలు భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో ఉండడానికి ఇది ఉపయోగపడుతుందని అన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను,టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ మల్యాల రామస్వామిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు గౌరవాన్ని తెచ్చి పెట్టాలి..

- మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి..

ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 16 (ప్రజా కలం ప్రతినిధి) పట్టుదలతో చదివి ఉన్నత స్థానాన్ని సాధించుకుని తల్లిదండ్రులకు ఉన్న గ్రామానికి మంచి పేరును తీసుకొచ్చినప్పుడే నిజమైన విద్యార్థిగా ఎదుగుతాడని మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపురం గ్రామానికి చెందిన ఆలేటి రక్షిత్ ను అభినందించి సన్మానించారు. జేఈఈ మైన్స్ లో ప్రతిభ కనబరిచిన రక్షిత్ ను సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి యమాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో సన్మానించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతు కొడుకులు ఉన్నత స్థానంలో చదవడం పట్ల తల్లిదండ్రులకు ఎంతో గౌరవం అని కొనియాడారు. జేఈఈ మైన్స్ లో98.08%(164/300 స్కోర్) సాధించి గొప్ప విజయాన్ని అందుకున్నాడు. విద్యార్థి ఆయన రక్షిత్ హైదరాబాద్ నిజాంపేటలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లో విద్యాభ్యాసం చేస్తూ ఉన్నాడు. తన కష్టపడే స్వభావం పట్టుదలతో తన కుటుంబానికి గ్రామానికి మండలానికి గర్వకారణంగా నిలిచాడని సీఐ అభినందించారు. గ్రామంలో ఉన్న యువత జెడ్ మార్గాల వైపు వెళ్లకుండా రక్షితము ఆదర్శంగా తీసుకొని విద్య భవిష్యత్తు నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధ్యమే అని రక్షిత్ నిరూపించాడని కొనియాడారు. యువత భవిష్యత్తును అంధకారంలోకి తీసుకు వెళ్లకుండా మంచి విజయాలను పొందుకోవాలని ఆకాంక్షించారు.

డివి రాఘవులు ను గెలిపించండి

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 16:- ప్రజా సమస్యలపై పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులు ని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ కోరారు. ఆదివారం ఎటపాక, చెన్నంపేట, బొజ్జిగుప్ప, కె ఎన్ పురం లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో సిపిఎం నాయకులు పాల్గొన్నారు. పట్టభద్రులు పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మెగా డీఎస్సీ ప్రకటిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీ ని విస్మరించి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, విస్మరించిన ప్రభుత్వ హామీ లపై శాసన మండలి లో ప్రశ్నించే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులు ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరావు, జిల్లా కమిటీ సభ్యులు ఐ వి, మండల కమిటీ సభ్యులు పి బాలకృష్ణ, జి హరి, ఇరపా అజయ్, ఇరపా సత్యం తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి తల్లితో సహా ఇద్దరూ పిల్లలు మృతి

- భర్త వేధింపుల వల్లే భార్య హారిక పిల్లలతో సహా ఆత్మహత్య

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై సిహెచ్ రవికిరణ్

ఎండపల్లి, పెగడపల్లి ఫిబ్రవరి 16 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం తేదీ 13.02.2025 రోజున పెగడపల్లి మండలం



మద్దులపల్లి గ్రామానికి చెందిన కంబాల హారిక తన భర్త అయినా తిరుపతి వేధింపుల కారణంగా క్షణికావేశంలో తాను పురుగుల మందు తాగి తన పిల్లలు అయినా కుమారుడు క్రిష్ణాంత్ వయసు (10) సంవత్సరాలు కూతురు మయాంతి వయస్సు (8) సంవత్సరాలు ఇద్దరు పిల్లలు కూడా అదే పురుగుల మందు త్రాగడంతో అది గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి తరలించగా కంబాల హారిక 14 వ తేదీన చికిత్స పొందుతూ యశోద హాస్పిటల్ లో మరణించగా తేదీ 16.2.2025 ఆదివారం రోజున తెల్లవారుజామున పిల్లలు అయినా క్రిష్ణాంత్ కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రి లో,మయాంతి కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినారని ఇట్టి సంఘటనపై పెగడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు.

ఎన్టీపీసీ-రామగుండం అధికారిక భాషను ప్రోత్సహిస్తోంది...

గోదావరిఖని, ఫిబ్రవరి 16: (ప్రజా కలం ప్రతినిధి) ఎన్టీపీసీ-రామగుండం ఎన్ బీ టీ అధికారిక భాషను ప్రోత్సహించడానికి మొబైల్ హిందీ బుక్ లైబ్రరీని ఆదివారం ప్రారంభించింది. ఎన్టీపీసీ - రామగుండం, నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్బీటీ)తో కలిసి అధికారిక భాష హిందీని ప్రోత్సహించడంలో తన నిబద్ధతను బలపరుస్తూ, టౌన్ షిప్ లో మొబైల్ హిందీ బుక్ లైబ్రరీని ప్రారంభించింది. హిందీ, తెలుగు, ఇంగ్లీషులో నాణ్యమైన పుస్తకాలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం దీని లక్ష్యమన్నారు. సంఘాలు.. సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో సంచార గ్రంథాలయాన్ని ఏజీఎం (హెచ్ ఆర్) బిజోయ్ కుమార్ సిద్దర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పాల్గొన్నారు. ఇది సంఘం నుండి వచ్చిన ఉత్సాహభరితమైన ప్రతిస్పందనను ప్రతిబింబిస్తుంది. ఈ చొరవ ఆ ప్రాంతంలోని ప్రతి పాఠశాలకు పుస్తకాలను తీసుకువెళుతుంది. విద్యార్థులు విభిన్న శ్రేణి సాహిత్య.. విద్యావనరులకు ప్రాముఖ్యతను కలిగిఉండేలా చూస్తారు. ప్రాంతీయ ఆంగ్ల- భాషా పుస్తకాలతో పాటు హిందీని ప్రచారం చేయడం ద్వారా ఎన్టీపీసీ బహుభాషా అభ్యాసం.. సాంస్కృతిక సుసంపన్నతను పెంపొందించడానికి రామగుండం తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ఈ చొరవ సామాజిక.. విద్యా అభివృద్ధికి విస్తృత నిబద్ధతకు అనుగుణంగా ఉంటుందని, జ్ఞానం సమాజంలోని ప్రతి మూలకు చేరుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రంలోని నీళ్లు తాగటం ఆరోగ్యానికి శ్రేయస్కరం..

- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్

గోదావరిఖని, ఫిబ్రవరి16: (ప్రజా కలం ప్రతినిధి)చలివెంద్రాలలో లోని కుండలలోని మంచి నీళ్లు త్రాగటం ఆరోగ్యానికి శ్రేయస్కరమణి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. రామగుండం పట్టణంలోని సండే మార్కెట్ లో. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓదెల రాజమౌళి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివెంద్రాన్ని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈసందర్భంగా కూరగాయల మార్కెట్ లో అయన కలియాతిరిగుతూ. మార్కెట్ లో కూరగాయలు అమ్ముకుంటున్న వ్యాపారుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. మార్కెట్లో వీది లైట్లు ఏర్పాటు చేయాలనీ పలువురు కోరగా. వెంటనే వీధి లైట్లు ఏర్పాటు చేయాలని ఎలక్ట్రికల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఠాకూర్ అయోధ్య సింఘ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

మేడిపల్లి ఫిబ్రవరి 16(ప్రజా కలం ప్రతినిధి) మేడిపల్లి గ్రామానికి చెందిన తునికి రాములు వయసు (42)సంవత్సరాలు అను వ్యక్తి గత సంవత్సరం నవంబర్ నెలలో దుబాయ్ దేశానికి వెళ్ళాడు కానీ అక్కడ అతడికి వీసా పడనందున మనస్థాపం చెంది అక్కడి నుండి తన కుటుంబ సభ్యులు కూడా చెప్పకుండా ఆదివారం ఉదయం మేడిపల్లి కి వచ్చి మేడిపల్లి గ్రామ శివారులోని కస్తూర్బా స్కూలు వెనకాల గల క్యాతం దశరథరెడ్డి వ్యవసాయ పొలంలో జీవితం మీద విరక్తి చెంది క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు మృతుడి భార్య తునికి శ్యామల ఫిర్యాదు మేరకు ఎస్సై శ్యామ్ రాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

- గిరిజనుల పండుగ అంటే మన అందరి పండుగ అన్న లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, ధర్మారం ఫిబ్రవరి 16 : (ప్రజా కలం ప్రతినిధి) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం బంజేరుపల్లి గ్రామం లో గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహా రాజ్ గారి జయంతి సందర్భంగా ఆదివారం రోజున ధర్మారం మండలం బంజేరుపల్లి గ్రామంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని సేవలాల్ మహా రాజ్ ను దర్శించుకొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సంధర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహా రాజ్ జయంతి సందర్భంగా గిరిజన సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిజేస్తున్నమని వారి జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సేవలాల్ జయంతి సందర్భంగా ఈ రోజు సెలవును ప్రకటించి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అట్టి వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందకరమైన విషయం అని ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గ గిరిజనుల పక్షాన వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గిరిజనుల పండగ అంటే మనందరి పండగ అని ఈ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సేవలాల్ మహారాజ్ గారి దేవాలయ నిర్మాణం పూర్తి చేయడంలో నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులను సేవలాల్ మహారాజ్ గారితో పోల్చడం సరైన పద్ధతి కాదని సేవలాల్ గారి కరుణ కటాక్షాలు ఆశీర్వాదాలు మన ప్రాంత ప్రజల పైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమం లో ధర్మారం మండల మార్కెట్ చైర్మెన్ డైరెక్టర్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీని ఓడించాలి

- బీజేవైఎం మండల అధ్యక్షులు గుండు రాజేష్

మంగపేట ఫిబ్రవరి 16 (ప్రజా కలం ప్రతినిధి)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్తామని బీజేవైఎం మండల అధ్యక్షులు గుండు రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చినటువంటి 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలాగే రైతు భరోసా ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికీ చెల్లించాలి రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలి రైతులు పండించిన సన్న వడ్ల ధాన్యానికి బోనస్ ఇప్పటివరకు చెల్లించలేదు వెంటనే చెల్లించాలి వృద్ధులకు వితంతువులకు పెన్షన్ 4000 వికలాంగులకు 6000 ఈ నెల నుండి అమలు చేయాలి అర్హులైన మహిళలందరికీ నెలకు 2500 వెంటనే చెల్లించాలి ఈ ఆరు గ్యారెంటీలు

420 హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో విశ్వాసం కోల్పోయారని కావున ప్రజలందరూ ఏకమై అధికార కాంగ్రెస్ వెడలు వంచే మంచి తరుణం ఆసన్నమైందని ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం అప్లికేషన్లతోటి కాలం గడుపుతోందని ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడంలేదని ఇందిరమ్మ ఇండ్లు రైతు ఆత్మీయ భరోసా భూమిలేని నిరుపేదలకే ఇవ్వాలని ఇవి నెరవేర్చని యెడల రానున్న రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అధికార కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

మహిళా సాధికారతకు అహల్యాబాయి హోల్కర్ నిలువెత్తు దర్పణం

- హిందూధర్మ పునరుత్తేజానికి కృషిచేసిన ధీరవనిత

- స్వదేశీ జాగరణమంచ్ మహిళా ప్రముఖ్ డాక్టర్ స్వప్న

పెద్దపల్లి,ఫిబ్రవరి16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

మహిళా సాధికారతకు అహల్యాబాయి హోల్కర్ నిలువెత్తు దర్పణం వంటివారని స్వదేశీ జాగరణమంచ్ తెలంగాణ ప్రాంత ప్రముఖ్ డాక్టర్ కళ్ళెం స్వప్న అన్నారు.రాణి అహల్యాబాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీసరస్వతి శిశుమందిరంలో సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విచ్చేసిన స్వప్న మాట్లాడుతూ అహల్యాబాయి మరాఠాలు పరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హోల్కరు వంశపు రాణిగా 1767లో మాల్వారాయ్ సింహాసనాన్ని అధిష్టించారని తెలిపారు.తగ్గులనే ప్రఖ్యాత దోపిడీదారులు,ఇతర దుండగుల నుంచి రాజ్య ప్రజలను రక్షించే ప్రయత్నాలను చేశారని గుర్తు చేశారు.ఎన్నో యుద్ధాలలో స్వయంగా తానే సైన్యానికి నాయకత్వం వహించి ముందుకు నడిపారని,యుద్ధ విద్యలలో స్త్రీలను ప్రోత్సహించి మహిళాసేనను ఏర్పరిచారని వివరించారు. వితంతువులకు భర్త ఆస్తి సంక్రమించేలా, కాలువలు,చెరువులు త్రవ్వించి వ్యవసాయ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ,సేవకు దానధర్మాలకు మారుపేరుగా నిలిచారని స్వప్న కొనియాడారు.మధ్యభారత మాళ్వా ప్రాంతంలోనే కాక భారతదేశమంతటా శివాలయాలు నిర్మించి,మహమ్మదీయుల దాడులలో శిథిలమైన అనేక ఆలయాలను పునర్నిర్మించారని

తెలిపారు.కాశీ, ద్వారక,మథుర,ఉజ్జయిని,సోమనాథ్ ,రామేశ్వరం, అయోధ్య,హరిద్వార్,ఘృష్ణేశ్వర్ అనేక పుణ్యక్షేత్రాలలోని అలయాలను పునరుద్ధరించి, హిందూధర్మ పునరుత్తేజానికి కృషి అహల్యాబాయి కృషి చేసినట్లు పేర్కొన్నారు.దేశ సంస్కృతి పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం స్త్రీశక్తి పురస్కారాన్ని నెలకొల్పారని తెలిపారు. ఇండోర్లోని విమానాశ్రయానికి దేవి అహల్యాబాయి హోల్కర్ విమానాశ్రయంగా నామకరణం చేశారన్నారు.ప్రతీ స్త్రీ అహల్యాబాయిని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ విశిష్టతను భావితరాలకు అందించేలా పని చేయాలని స్వప్న పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణమంచ్ నాయకురాల్లు బల్ల స్వప్న,రాష్ట్ర సేవిక సమితి సహ కార్యవాహిక కామారపు మంజుల,పాక సంధ్య,జిల్లా సంయోజిక శ్రీదేవి,రజనీ,ఉపాధ్యాయురాళ్ళు, గృహిణులు, వివిధ రంగాలలో స్థిరపడిన మహిళలు పాల్గొన్నారు.

బీసీలు అనుభవించేది అంబేద్కర్ రాజ్యాంగ ఫలాలే

- మాజీ ఎంపిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్

8 ఇంక్లైన్ కాలనీ,ఫిబ్రవరి 16: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఈరోజు బీసీలు రాజ్యాంగ పలాలు అనుభవిస్తున్నారని వెంకట్రావుపల్లి మాజీ ఎంపిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం 8 ఇంక్లైన్ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.వారు త్యాగ ఫలితమే ఈరోజు

బీసీలు అనగారిన వర్గాలకు హక్కులు సాధించబడ్డాయన్నారు పూలే అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాల అంకుస్ ఆధ్వర్యంలో జరిగిన జ్ఞానముల కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,సింగరేణి ఎస్సీ ఎస్టీల సంఘం నాయకులు,బొచ్చు శంకర్,బూడిద సమ్మయ్య ,మేకల సురేష్,రొంటాల ఐలయ్య, శ్రీ కె ఆదినారాయణ,గోడిసెల రాజశేఖర్,ఆత్మకూరి సురేష్, బషీర్,బాదే వెంకటేశ్,మోరే సారయ్య, యెల్లావుల రాములు,చాట్ల సదానందం, మాజీ సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.

సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు..

- ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

గోదావరిఖని, ఫిబ్రవరి 16 : (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని గాంధీనగర్ లోని డీజీఎం (ఫారెస్ట్) కర్ణ బానోత్ ఆధ్వర్యంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం, రాష్ట్ర అధ్యక్షులు ఆహ్వానం మేరకు సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. మహారాజ్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రామగుండం నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో బంజారా కుల బాంధవులు అందరూ ఘనంగా తీహార్ను చేసుకుంటున్నారన్నారు. సింగరేణి వ్యవస్థలో దాదాపుగా 500 మందితో ఈ జన్మదినా వేడుకలు జరుగుతున్నాయన్నారు. బంజారా కుల బాంధవుల సంక్షేమం కోసం కార్యాలయం ఏర్పాటు చేసుకొని నడిపిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. యావత్ బంజారా బంధువు మిత్రులకు అందరికీ కూడా సేవలాల్ జన్మదిన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంతం బాగుండాలన్నారు. సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి చెందాలని, రాష్ట్రం బాగుండాలని, ప్రతిఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

23వ శ్రీ అష్టలక్ష్మి యాగం సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిబ్రవరి 16...

రాఘవ నిలయం (రెడ్డి సత్రం) నందు మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కూనవరం రోడ్డు పాతగుండాల జాతీయ రహదారి 30 భద్రాచలం నుండి 4 కిలోమీటర్ల దూరంలో రోడ్డు సమీపంలో 23వ శ్రీ అష్టలక్ష్మి యాగం కరపత్రాలను ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే - ప్రజా సేవకులు గౌ,, శ్రీ డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు పట్టణ ప్రముఖుల. ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం చేసే ఈ బృహత్తరమైన కార్యక్రమంలో మహిళలు పిల్లలు జంటలు జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి ప్రతిరోజు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా అలానే వారు బంధువులకు కూడా తెలియపరిచేలా చేయాలని ప్రజలని కోరారు. మహిళల కొరకు సుమంగళి యాగం. కుంకుమార్చన, విద్యార్థుల కొరకు హయగ్రీవ యాగం మరియు వారికి ప్రతిమలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతిరోజు కూడా యజ్ఞం జరిగే సమయంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించవచ్చని భక్తులని కోరారు. 12 రోజులు కూడా విశేషమైన యజ్ఞం జరుగుతుందని అందులో తమ తమ వంతుగా అక్కడికి విచ్చేసి విశేషమైన సేవలను కూడా అందించవచ్చని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని స్వామీజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చార్య స్వామి, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు గాదె మాధవరెడ్డి, నక్క భాస్కరరావు. నాయకులు , వెంకటరెడ్డి,ఎల్ వెంకటేశ్వర్లు, దార బాలాజీ, అష్ట లక్ష్మీ వైభవ దీపిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

పాలేరు ఫిబ్రవరి 16(ప్రజా కలం న్యూస్) పాలేరు ఖమ్మం ఆదివారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో జరిగిన కందుల లక్ష్మయ్య కుమారుని వివాహానికి, కూసుమంచిలోని ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో పార్తబోయిన లక్ష్మయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నేలకొండపల్లి మండలం అనాసాగరంలో జరిగిన తాటికొండ శ్రీనివాసరావు కుమారుని అన్నప్రాసన వేడుకకు, ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడులో జరిగిన బుర్ర ఉపేందర్ కుమారుని అన్నప్రాసన వేడుకకు హాజరయ్యారు. చిన్నారులను ఆశీర్వదించారు. రెడ్డిపల్లిలో టెంకటి శ్రీనివాసరావు కుమారుని వివాహానికి, రఘునాథపాలెం మండలం పుటాని తండా గ్రామంలో జరిగిన మూడ్ బాలాజీ కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

చిన్ననాటి స్నేహితురాలి కుటుంబాన్ని పరామర్శించిన బీపీ నాయక్

బోనకల్ ఫిబ్రవరి 16 (ప్రజాకలం ప్రతినిధి):

చిన్ననాటి స్నేహితురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. ఇటీవల అనారోగ్య కారణంగా మరణించిన గంగుల నర్సమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ తన చిన్ననాటి స్నేహితురాలు గంగుల రాధా, వారి మాతృమూర్తి మరియు కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని నెరవేస్తున్నారు. ఇలాంటి సమయంలో మనోధైర్యంతో ఉండాలని, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కమనీయం.. కడురమణీయం... శ్రీ వెంకటేశ్వర కళ్యాణం

- దండమూడి ఎంక్లేవ్ నందు ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం...

- ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

ఆదివారం 132-జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్ నందు వైభవోపేతంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....స్వామి వారి కరుణా కటాక్షలతో ప్రజలంతా సుభిక్షంగా, సంతోషంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, కిరణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాల్, వెంకట్, పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



రేణుక ఎల్లమ్మ దేవి రజతోత్సవంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో పరధిలోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన రజతోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్ని అనంతరం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సహదేవ్, రవి, నర్సింగ్, లింగం సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు లాయక్, నరేశ్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, నాయుడు, అజయ్, రహీమ్, అమీర్ అలీ, దిగంబర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ నగరంలో యువకుడు దారుణ హత్య

ప్రజాకలం/ మేడ్చల్ జిల్లా (ప్రతినిధి)

నగరశివారు మేడ్చల్‌లో పట్టపగలు నడిరోడ్డుపై యువకుని దారుణంగా హత్య చేసిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై ఓ వ్యక్తిని దారుణంగా కత్తులతో పొడిచి చంపిన ఘటన కలకలం రేపింది. ఉమేష్ (25)ను ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని ఇద్దరు కత్తులతో పొడిచి దారుణంగా హతమార్చారు. ఈఘటనలో తీవ్రంగా గాయపడిన ఉమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ తర్వాత నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో హత్యకు గురైన యువకుడి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఇలాంటి హత్యలు జరగకుండా ముందస్తు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఇంటింటికి పూలే అంబేద్కర్ జ్ఞానమాల చేపట్టాలి

దేశ ప్రజలకు రక్షణ కవచం భారత రాజ్యాంగం - మంతెన సంపత్, తోట వేణు

గోదావరిఖని, ఫిబ్రవరి 16: (ప్రజా కలం ప్రతినిధి)

మహాత్మా జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మంతెన సంపత్, ప్రముఖ కార్మిక నాయకులు, తోట వేణు లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్లరమేష్ బాబులతో కలిసి గోదావరిఖని పట్టణంలో, పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టారు మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిటచేపట్టే జ్ఞానమాల కార్యక్రమం అనగారిన వర్గాల్లో చైతన్యాన్ని స్ఫూర్తిని నింపుతుందని, ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన సంపత్ అన్నారు, పూలే అంబేద్కర్ జ్ఞానమాల కోల్,బెల్టు ప్రాంతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలన్నారు, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇంటింటికి జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. పూలే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఇంటింటికి తీసుకువెళ్లే కార్యక్రమంలో తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు, ప్రముఖ కార్మిక నాయకులు తోట వేణు మాట్లాడారు మనువాద శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు అందుతున్నాయని దానిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు, భారత రాజ్యాంగమే దేశ ప్రజలకు రక్షణ కవచంగా ఉందన్నారు పూలే అంబేద్కర్ జ్ఞానమాల గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆలయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో,తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, సభ్యులు ఆర్నా కొండ కొండ వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బోట్ల స్వామి, జిల్లా కోకన్వీనర్లు, పోగుల రంగయ్య దుబాసి బొందయ్య గద్దల శశిభూషణ్, కలువల రాజేశం,అంతర్గాం మండల సీనియర్ నాయకులు ఉప్పులేటి పవన్ కుమార్, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఏ కరీం ప్రధాన కార్యదర్శి శనిగరం చంద్రశేఖర్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కొంకటి శ్రీకాంత్, ఆవు నూరి రాంబాబు, మంతెన అశోక్, కుక్క సతీష్ సిహెచ్ రమేష్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు కృష్ణ చారి కలవల సాగర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, కలువల రాజేశం ఆధ్వర్యంలో మంతెన సంపత్, తోట వేణు లకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేయాలి

:ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉమా మహేష్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

క్రాంతి ఆటో యూనియన్ ఐడిపిఎల్ అడ్డా ఆటో డ్రైవర్ల సమావేశం ఆదివారం గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ విచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 12000 ఇస్తామని అదేవిధంగా మీటర్ చార్జీలు పెంచుతామని అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు చేయడంలో విఫలమైందని వెంటనే ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని కార్మిక సంఘాల్లో ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు గతంలో సమ్మె నోటీసులు ఇస్తే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ల సమస్యలను నెరవేరుస్తామని చెప్పి నేటికీ రెండు నెలలు గడిచినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ఏఐటీయూసీ ఆటో డ్రైవర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కూడా అన్ని ఆటో కార్మిక సంఘాలను కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహిస్తామని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బూర్జువా పార్టీలే కాబట్టి అవి రెండు వ్యాపారవర్గ దృష్టితోటే పరిపాలన సాగిస్తాయని విమర్శించారు. కార్మిక వర్గ దృక్పథంతో పనిచేయవని కార్మిక వర్గ దృష్టితోటి పనిచేసే ఏకైక పార్టీలు కమ్యూనిస్టు పార్టీలేనని గుర్తు చేశారు. కార్మిక వర్గ లోకమంతా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉంటే కార్మికులే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఈ విషయాన్ని కార్మిక నాయకులందరూ ప్రజలకు తెలియజేసేలా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుమార్, ఆటో యూనియన్ నాయకులు విజయ్,చందు, పూర్ణ, యాదన్న, నగేష్, తోపాటు సుమారు 40మంది ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

191 ఎన్టీఆర్ నగర్ కాలనీ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 191 ఎన్టీఆర్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ పార్క్ స్థలంలో సమావేశమై నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మరియు లీడర్ కొలన్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ గా రెడ్డిపల్లి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ గా లక్ష్మి మరియు కాలప్ప, జనరల్ సెక్రెటరీగా దేవరాజ్, ఉదయ్, ప్రచార కార్యదర్శిగా కోటేష్ యాదవ్, ప్రవీణ్ చారి, కోశాధికారిగా మోహన్ ఎన్నుకోబడ్డారు. ఈకార్యక్రమంలో కెఎస్ఆర్ మాట్లాడుతూ...మీకు ఎటువంటి సమస్యలు ఉన్న ఇప్పుడు ఎన్నుకోబడిన వారికి తెలియజేస్తే వారు మాకు తెలియజేస్తారు మేము వీలైనంత త్వరగా ఆ పనిని నిర్వర్తించడానికి ప్రయత్నిస్తాము మీకు ఎటువంటి సమస్యలు ఉన్న మీకు మేమున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఏడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగుల మధుసూదన్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ ఆవుల రాముయాదవ్, మోరంపూడి శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత ను కలిసిన వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి

వైరా ఫిబ్రవరి 16(ప్రజా కలం న్యూస్) వైరా మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ బాణోత్ చంద్రావతి ఆదివారం ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి ఫౌండర్ కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏడాది ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజల్లో అవగాహన కల్పించి, సంక్షేమ పథకాల కొనసాగింపులో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న తప్పుడు విధానాలు, రైతు రుణమాఫీ, రైతుబంధు లాంటి కీలక పథకాలను అమలు చేయడంలో చేస్తున్న నిర్లక్ష్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాజాగా కులగణన పేరుతో రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా బీసీలను మరో మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు అద్దం పడుతుందని కవిత అన్నారు. ఈ సందర్భంగా డా బాణోత్ చంద్రావతి ఎమ్మెల్సీ కవితకు అభినందనలు తెలిపారు.

అమెరికా అమ్మాయితో హనుమకొండ అబ్బాయి వివాహం

హనుమకొండ ఫిబ్రవరి 16 ప్రజా కలం ప్రతినిధి

అమెరికాకు యువతితో హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుల్లా గ్రామానికి చెందిన యువకుడితో వివాహం హనుమకొండలో ఏ ఆర్ ఆర్ గార్డెన్ లో వివాహం జరిగింది.నీరుకుల్ల గ్రామానికి చెందిన రఘునాథ్ రావు వైశాలి దంపతుల కుమారుడు సతీష్ చంద్ర ఉన్నత చదువుల కోసం పదేళ్ల క్రితం అమెరికాకు వెళ్లాడు అక్కడ ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. 2021 సంవత్సరంలో అమెరికాలోని టొరంటో రాష్ట్రానికి చెందిన జెస్సి కా యువతి తో పరిచయం ఏర్పడింది. జెస్సికతో ఏర్పడిన పరిచయం కాస్తగా ప్రేమగా మారింది దీంతో ఇరు కుటుంబాల అంగీకారంతో హిందూ సాంప్రదాయం ప్రకారం హనుమకొండలోని పెద్దమ్మ గడ్డ రోడ్ లో ఏ ఆర్ ఆర్ గార్డెన్లో వివాహ బంధంతో వారిద్దరూ ఒకటయ్యారు.హిందూ సాంప్రదాయ ప్రకారం పెళ్లి చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని యువతి జెస్సికా తెలిపారు. ఇండియాలో మూవీస్ చూశానని అందులో పుష్ప సినిమా అంటే ఎంతగానో ఇష్టమని పేర్కొన్నారు. ఇద్దరు ఇష్టపడి పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో వారి ఇష్ట ప్రకారం పెళ్లి జరిపించడం జరిగిందని పెళ్లి కుమారుడి తండ్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..

హనుమకొండ ఫిబ్రవరి 16 ప్రజా కలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోశ్ కుమార్ పిలుపు మేరకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసంలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు.కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని,కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.రేపు కేసీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని,సాఆద్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాలలో ప్రప్రథమంగా ప్రారంభించింది స్వయంవార్

హనుమకొండ ఫిబ్రవరి 16 ప్రజా కలం ప్రతినిధి వరంగల్ లో ప్రారంభించిన స్వయంవార్ స్టోర్స్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా 85 బ్రాంచ్ లకు విస్తరించాయని 12 రాష్ట్రాలు 47 నగరాలలో వివాహాది శుభాకార్యలకు పిల్లలకు,యువకులకు పెద్దలకు అందరికి అందుబాటులో కలెక్టన్స్ రీసినబుల్ ధరలలో

షేర్వాణి,ఇండో వెస్ట్రన్,జోదపూరి బ్లాజర్స్,సెమీ ఇండో వెస్ట్రన్,కుర్తా పైజమా,మోడీ సెట్,పట్టు పంచె,పగిడి మోజీడీ టై పెర్ఫ్యూమ్స్,దుపట్టా లెనిన్ కుర్తాస్ షర్ట్స్ ప్రత్యేకంగా మా వద్ద లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కానం మల్లికార్జున్,కానం నమశ్శివాయ,కాసం కేదారినాథ్,కాసం శివ ప్రసాద్,పి యన్ మూర్తి,పుల్లూరు అరుణ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ టి మాథ్యూస్ చర్చిలో యూత్ సండే కార్యక్రమానికి హాజరై మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్, సంజయ్ గాంధీనగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఎస్ టి మాథ్యూస్ చర్చ్ లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం చర్చి పాస్టర్స్ ప్రార్థన చేసి కూన శ్రీశైలం గౌడ్ ని ఆశీర్వదించారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సర్వమత సమ్మేళనం మా దేశం, మనం ఒకరికొకరం గౌరవించుకోవడం మన సంప్రదాయం అన్నారు.. నియోజకవర్గం ప్రజలే నా బలం అన్నారు.. ఈకార్యక్రమంలో పాస్టర్ జి.ప్రేమ్ కుమార్, గొల్ల జాన్, వినోద్ కుమార్, గొల్ల విజయ్ కుమార్, పద్మారావు, జాన్సన్, చిన్న, రాజు, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బండి శ్రీనివాస్, పులి సందీప్, షాకీర్, తోఫిక్, చోటు, మధు, రాజిరెడ్డి, చర్చి సభ్యులు, క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో పజ్జన్న కుటుంబం

అనవాయితీగా మొక్కులు చెల్లింపులు, ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్ : ఫిబ్రవరి 16 ప్రజాకలం ప్రతినిధి

సికింద్రాబాద్ శాసనసభ్యుడు మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో కోవివైన మల్లన్న దేవున్ని సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. ప్రతీ ఏటా కొమరవెల్లి జాతర రోజుల్లో స్వామి వారిని దర్శించుకొవడం పద్మారావు గౌడ్ కుటుంబ సభ్యులకు ఆనవా యితీగా వస్తుందని వివరణ ఇచ్చారు. గత దశాబ్దాల కాలంగా మల్లికార్జున స్వామిని దర్శించుకోవదానికి కుటుంబ సమేతంగా వస్తున్నట్లు స్పష్టం చేశారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు ఆయన వెల్లడించారు.

మహనీయులకు పూలదండలు

మల్కాజిగిరి,ఫిబ్రవరి16, (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి చింతల్ బస్తి రోడ్డులో గల ప్రపంచ మేధావి భారతరత్న భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి,మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ప్రతి ఆదివారం మల్కాజిగిరి,ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారానికి ఒకరు చొప్పున దండలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు శ్రీరామ్ ఉపేందర్ మహనీయులకు తోటి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో కలిసి దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానుభావులను స్మరించుకోవడంలో ఎంతో కొంత నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నీలం సతీష్,కుమారస్వామి, వెంకట్రావు,రామ్మోహన్,బాబన్న,పటేల్ బాబు,గణేష్,రాజు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

గండి చిత్తారమ్మ ఆలయం వెనకాల చెరువులో గల్లంతైన యువకులు

శామీర్ పేట / ఫిబ్రవరి 16(ప్రజా కలం ప్రతినిధి) :

గండి చిత్తారమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చిన యువకులు చెరువులో గల్లంతైన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల

ప్రకారం ఆదివారం శామీర్ పేట మండలం పొన్నాల గ్రామ పరిధిలోని శ్రీ గండి చిత్తారమ్మ ఆలయానికి ఆరుగురు యువకులు (మిత్రులు) జగద్గిరిగుట్టకు చెందిన బాలు (25), సందీప్ సాగర్(27), రాంపల్లి సందీప్(26), సాయి చందర్(25), కీసర మండలం నాగారం కు చెందిన ఒగ్గు బాలకృష్ణ (24), కర్ర నితీశ్ కుమార్(24) లు శామీర్ పేట మండలం పొన్నాల గండి చిత్తరమ్మ ఆలయానికి దాదాపు ఉదయం 11 గంటలకు వచ్చారు. అక్కడ చిత్తరమ్మ ని దర్శించుకొన్నారు. ఆలయం వెనకాల ఉన్న చెరువు దగ్గర వంట వండుకొని వాళ్ళ వెంట తెచ్చుకున్న మద్యం, కళ్ళు సేవించారు. సుమారు సాయంత్రం 5 గంటలకు ముగ్గురు యువకులు పాలసంతుల బాలు, అలలికంటి సందీప్ సాగర్, ఒగ్గు బాలకృష్ణ లు చెరువులో కి ఈతకు వెళ్లారు. అందులో ఒక్కరు తిరిగి రాగా మరో ఇద్దరు పాలసంతుల బాలు, అలలికంటి సందీప్ సాగర్ లు చెరువులో గల్లంతు అయ్యారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం శామీర్ పేట పోలీసులు, ఫైర్ సిబ్బంది గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

గజ్వేల్ నియోజకవర్గం:16 ఫిబ్రవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి) గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం భావనందపూర్ గ్రామనికి

చెందిన మీసాల లావణ్య అనారోగ్యం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు నర్సింలు రాజు దయకర్ రమేష్ భాను సాయి శ్రీకాంత్ కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

స్నేహితుని కుటుంబానికి చేయూత

ఎస్ ఎమ్ హెచ్ పూర్వ విద్యార్థుల ఆపన్న హస్తం

సిద్దిపేట జిల్లా
ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 16.

వారు రక్త సంబంధికులు కారు, ఒక్క ఊరు వారు కాదు, బంధువులు అంతకన్నా కాదు, కానీ తమతో కలిసి చదువుకున్న మిత్రుని కుటుంబం ఆవదలో ఉందని తెలుసుకొని, తలకొంత పోగేసుకొని ఆ కుటుంబానికి మేమున్నాం అని చాటి చెప్పారు. గుండెపోటుతో అకాల మరణం చెందిన స్నేహితుని కుటుంబానికి మిత్రులు అండగా నిలిచి, ఆ కుటుంబానికి మేమున్నాం అని భరోసా కల్పించారు. స్నేహితులంతా కలిసి 30,000/- వేల ఆర్థిక సహాయం చేయడంతో పాటు మృతుని పిల్లల పై చదువుల కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ సిద్దిపేటలోని స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్ లో ఉంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించాడు. అనంతరం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రయివేటు జాబ్ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నాడు. కాగా ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందాడు. దింతో అతనితో కలిసి చదువుకున్న మిత్రులు అతని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకున్నారు. ఎస్ హెచ్ ఎమ్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందుకోని 30 వేల రూపాయలు సేకరించి ఆదివారం ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఎమ్ పూర్వ విద్యార్థులు సదానందం, బాబు, రమేష్, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి16:

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ చొరవతో వచ్చినటువంటి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇవ్వడం జరిగినది లబ్ధిదారుల పేర్లు

రామాబాయి,కొమ్ముల.విమల,ప్రభాకర్,న్యాలం రాజేశ్వరి. ముఖ్యమంత్రి మరియు సునీల్ కుమార్ కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలెం గ్రామ అధ్యక్షుడు బ్రమ నాయుడు,సింగారం అవినాష్,ఏలేటి రాజన్న,సింగారం నర్సయ్య,చిరంజీవి,శశి, నరేష్ హరీష్ ,కలిల్,సమ భూమన్న,కుంట రవిశంకర్.ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండి మునిరుద్ధిన్,సింగారం లక్ష్మి,అంగడి మమత మలూరి బాబురావు,ఏనుగు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టైగర్స్ కుంఫు కరాటే జిల్లా స్థాయి పోటీలు

హయత్ నగర్, ఫిబ్రవరి16 (ప్రజాకలం ప్రతినిధి):

హయత్ నగర్ సామానగర్ గౌతమి స్కూల్ గ్రౌండ్ లో టైగర్స్ కుంగ్ ఫు జిల్లాస్థాయి బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను ఆర్గనైజర్ మునుకుంట్ల శివ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి 70 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బెల్టులు మరియు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హయత్ నగర్ పట్టణ సిఐ నాగరాజు గౌడ్ టైగర్స్ కుంగ్ ఫు రాష్ట్ర కార్యదర్శి మాస్టర్ మామిడాల శ్రీనివాస్ విచేసి మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో అమ్మాయిల పైన జరుగుతున్న అత్యాచార దాడులను ఎదురుకోవాలి అంటే ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ వంటి విద్యలు నేర్చుకోవాలి ప్రతిరోజు ఉదయం వ్యాయామం చేయడం వలన మంచి ఆరోగ్యం మరియు శరీర దృఢత్వం క్రమశిక్షణ ఆత్మరక్షణ ఏకాగ్రత మంచి మేధస్సు కలిగి ఉంటారని ఆలాగే ఈ యొక్క సర్టిఫికెట్ ఉన్నత చదువులకు స్పోర్ట్స్ కోటాలో జాబ్స్ సాధించడానికి ఉపయోగపడుతయిని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు చేతులతో మట్టి పెంకలను టైల్స్ పలగొట్టడం చాతి మీద బండ పగలగొట్టడం విద్యార్థిని తల్లీ తండ్రులను ఎంతగానో ఆకర్శించింది ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థుల కు బెల్ట్స్,సర్టిఫికెట్స్ మెమోంటోస్ అందజేశారు. టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ రాష్ట్ర సెక్రటరీ మాస్టర్ ఎం శ్రీనివాస్ మరియు కోచ్ మునుకుంట్ల శివ గౌడ్ ఈ యొక్క కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ జి శ్రీకర్,బాలాజీ,హేమ విద్యార్థిని తలితండ్రులు తది తరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే

సిద్దిపేట జిల్లా ఫిబ్రవరి 16 (ప్రజా కలం ప్రతినిధి)

దొమ్మాట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఎస్ సీనియర్ నాయకులు గన్నమనేని మోహన్ రావు విద్యుత్ ప్రమాదానికి గురి కావడం పట్ల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆదివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాటలోని ఆయన స్వగృహంలో మోహన్ రావును కలిసి పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. పెద్ద గండం నుండి బయట పడ్డావని తెలిపారు. ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రహీముద్దీన్, నాయకులు నర్రా రాజేందర్, సుకురి లింగం తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ కు పదేళ్ళు.. రేవంత్ రెడ్డికి ఏడాది అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత!

ప్రగల్ బాలు పలికిన కేసీఆర్ మట్టికరించారు..

బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్..

గజ్వేల్:16 ఫిబ్రవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి)

బిఆర్ఎస్ పార్టీ పరంగా అభ్యర్థిని నిలబెట్టలేక పోయింది. కాంగ్రెస్ కూడా ఈయన మా అభ్యర్థి అని నిలిపే ప్రయత్నం చేయలేదు. పట్టభద్రులు, టీచర్లు సామాజిక దృక్పదం, ప్రాపంచిక దృక్పదం ఉన్నవారు. స్వతంత్ర ఆలోచనతో ఓటు వేస్తారు. ఎవరిని ఎన్నుకుంటే రేపు మాకోసం నిలబడతారు అనే ఆలోచించి ఓట్లు వేస్తారు. టీచర్ల ట్రాన్స్ఫర్స్ సమయంలో 317 జీఓ తెస్తే దానికి వ్యతిరేకంగా బరిగేసి కొట్లాడిన పార్టీ బీజేపీ అని స్పష్టంగా టీచర్లలో ఉంది. ఆనాడు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పి టీచర్ల దుఃఖానికి కారణం అవుతున్న పార్టీ కాంగ్రెస్. టీచర్ల బాధ ఇంకా కొనసాగుతుంది. అందుకే మా అభ్యర్థికి ఓటు వేస్తే మీకు సంపూర్ణంగా అండగా ఉంటుంది. గ్రాడ్యుయేట్లు కూడా ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. అమెరికా సైతం ఆంక్షలు విధించిన నేపథ్యంలో మన పిల్లలకు మనమే ఉద్యోగావకశాలు కల్పించాలి, అందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇవ్వాలని. నాణ్యమైన యువశక్తిని తయారుచేయాలని 2024-25 బడ్జెట్ లో నాలుగు లక్షల కోట్ల రూపాయలు బాజాప్తా పెట్టారు. మోదీ ప్రభుత్వం మొదటి సారిగా ఈ ప్రయత్నం చేస్తుంది. నిరుద్యోగ సమస్య కంటే పెద్ద సమస్య లేదు అని భావిస్తున్నారు. భారత అభివృద్ధిలో నిరుద్యోగులను భాగస్వామ్యం చేయకపోతే క్షమించరాని తప్పు అని భావించి ఈ పని చేస్తుంది. కెసిఆర్ గురించి తెలుసుకోవడానికి పదేళ్లు పడితే రేవంత్ రెడ్డి నిజస్వరూపం ఒక యాడాదిలోనే బయటపడిందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విమర్శించారు ప్రజలు కాంగ్రెస్ బీఆర్ఎస్ ను నమ్మడం లేదని ఒక్క బీజేపీ నే మాత్రమే నమ్ముతున్నారని పేర్కొన్నారు ఇవాళ ఆయన గజ్వేల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ ఈ గడ్డమీద తమకు తిరుగు లేదని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ను ఆయన పార్టీని గత లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు మట్టి కరిపించాలని తెలిపారు. తనతోపాటు అనేకమంది బీసీ నేతలను బయటకు పంపిన పార్టీ బిఆర్ఎస్ అని వారి పాలనలో మంత్రులంతా ఉత్సవ విగ్రహాలేనని ఎస్సీలకు ఎస్టీలకు బీసీలకు అవకాశం ఇచ్చి ఉంటే ఆ పార్టీకి ఈనాడు ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు బీసీ అని మాట ఇస్తే అర్హత ఆ పార్టీకి కెసిఆర్ కుటుంబానికి అర్హత లేదన్నారు కేంద్ర మంత్రివర్గంలో అత్యధికంగా బీసీలకే అవకాశం లభించింది అన్నారు 37 జీవోతో టీచర్లను కెసిఆర్ హింసిస్తే బిజెపి అండగా నిలిచిందని గుర్తు చేశారు అలాగే తాను గజ్వేల్ లో పోటీ చేస్తే ప్రజలు గొప్పగా ఆదరించారు అని అన్నారు. కేంద్రం నిధులు ఇస్తేనే గ్రామంలో పనులు జరుగుతున్నాయని అన్నారు. పార్లమెంట్లో ప్రతిపక్ష పార్టీలు ప్రవర్తిస్తున్న తీరును చూసి దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు తెలంగాణలో బిజెపికి ఇంకా ఎక్కువ సీట్లు ఇవ్వాల్సిందని అనుకుంటున్నారని చెప్పారు నిరుద్యోగుల టీచర్స్ మహిళలు యువకులు రైతుల సమస్యలు తీరాలంటే బిజెపి రావాలని అందరూ కోరుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు జశ్వంత్ రెడ్డి, యెల్లు రాంరెడ్డి, టేకులపల్లి రాంరెడ్డి, నలగామ శ్రీనివాస్, కప్పర ప్రసాద్ రావు, వెంకటరమణా, నందన్ గౌడ్, సింగం సత్తయ్య, కుడిక్యాల రాములు, వివిధ పట్టణ, మండలాల మనోహర్ యాదవ్, అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, రామ్ రెడ్డి ఐలయ్య యాదవ్, మన్నే శ్రీనివాస్ సంపత్ రెడ్డి, సత్యం ముదిరాజ్, జానకిరామ్ గౌడ్, బక్క వెంకటేష్, నత్తి శివకుమార్ ఎల్కంట్టి సురేష్, బండారు మహేష్ వెంకట్ రెడ్డి మడ్గురి నర్సింహా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

అరుణోదయ యువజన సంఘం కమిటీ ఎన్నిక

అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులుగా కొండమడుగు స్వామి

- యువజన సంఘం అభివృద్ధికి కృషి చేస్తా
- -అధ్యక్షుడు కొండమడుగు స్వామి

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 16 (ప్రజా కలం)

పోచంపల్లి మున్సిపాలిటీలో ముక్తపుర్ గ్రామంలో అరుణోదయ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మీసాల శ్రీను ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులుగా కొండమడుగు స్వామి, ఉపాధ్యక్షులు కొండమడుగు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కొండమడుగు బాలకృష్ణ, సహాయ కార్యదర్శి కొండమడుగు నరసింహ, కోశాధికారి కొండమడుగు రమేష్, సాంస్కృతి కార్యదర్శి కొండమడుగు ప్రవీణ్, క్రీడల కార్యదర్శి పూతల కిషన్, కార్యవర్గ సభ్యులు పోతగల మహేష్ కొండమడుగు నవీన్, కొండమడుగు శేఖర్, కొండమడుగు లింగస్వామి, కొండమడుగు చైతన్య, ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ యువజన సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ యువజన సంఘం మాజీ అధ్యక్షులు కొండమడుగు రాజు పోతగాళ్ల ధనుంజయ దేవిగారి

అరుణోదయ యువజన సంఘం అధ్యక్షులుగా కొండమడుగు స్వామి

బాలయ్య కొండమడుగు రోషన్ యాదగిరి నర్సింహ పోతగాళ్ల తరుణ్ కొండమడుగు ఆనంద్ ప్రభాకర్ ప్రసాద్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మాలలను రాజకీయంగా అణిచివేసే విధంగా కాంగ్రెస్ పార్టీ విధానం

తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు బేర బాలకిషన్

మహేశ్వరం, ఫిబ్రవరి 16,(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఈ నెల నాలుగో తేదీన. ఎస్సీ వర్గీకరణపై ప్రవేశపెట్టిన పూర్తిగా తెలంగాణలో ఉన్న 40 లక్షల మంది మాలలకు పూర్తిగా అన్యాయం చేసే విధంగా ఉందని. అనాదిగా కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని పనిచేస్తున్న గత శాసనసభ ఎన్నికల్లో అవిశ్రాంతంగా పోరాడిన . మాలలను రాజకీయంగా అణిచివేసే విధంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వ్యవహరిస్తున్నారని... గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రావడానికి అహోరాత్రులు కష్టపడ్డ మాలలను దృష్టిలో పెట్టుకోకుండా గత శాసనసభ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని మనువాద బిజెపి పార్టీకి బహిరంగంగా ప్రచారం చేసిన మందకృష్ణ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలవగి మాలలకు అన్యాయం చేస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతుందని ఎస్సీ రిజర్వేషన్ 18 శాతానికి పెంచి అత్యంత వెనుకబడిన ఎస్సీ కులాలు కాటికాపరి బ్యాగరి వృత్తిదారులకు బుడగ జంగాలకు నేతకాని సంచార జాతులకు మూడు పర్సెంట్ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. మల్లు భట్టి విక్రమార్క. గారిని. తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ లో తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు బేర బాలకిషన్ జి చెన్నయ్య చెరుకు రామచందర్.. తాళ్లపల్లి రవి బూర్గుల వెంకటేశ్వర్లు.. గుపోజు రమేష్ లతోపాటు తెలంగాణలో ఉన్న 32 మాల సంఘాల నాయకులు కలిసి . విజ్ఞప్తి చేశారు.. ఈ సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేరా బాలకిషన్ (బాలన్న) మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాలలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఒక్క సంక్షేమ ఫలం అందకుండా దళిత బంధు మూడెకరాల భూమి.. ఎస్సీ కార్పొరేషన్ లో రుణాలు ఎస్సీ గురుకుల పాఠశాలలో మాలలకు పూర్తిగా అన్యాయం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. మల్లు భట్టి విక్రమార్క గారు చొరవ తీసుకొని ఈ వర్గీకరణ వల్ల నష్టపోయే. మాల మాల ఉప కులాలకు న్యాయం చేయాలని మల్లు భట్టి విక్రమార్క తో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి.. అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీ ల దృష్టికి తీసుకొని వచ్చారు.

పార్కు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సబితా ఇంద్రారెడ్డి మొక్కలు నాటించాలి

బడంగ్ పేట బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణా రెడ్డి

బాలాపూర్, ఫిబ్రవరి 16, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17న కేసీఆర్ జన్మదిన సందర్భంగా తన బిఆర్ఎస్ నాయకులకు అనుచరులకు మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు అందుకుగాను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్-1 బిజెపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి స్పందిస్తూ కార్పొరేషన్ లో ఉన్న పార్క్ స్థలాలను సబితా ఇంద్రారెడ్డి అనుచర గణం కబ్జాలు చేస్తే ఎమ్మెల్యే మొక్కలను నాటాలి అని పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సబితా ఇంద్రారెడ్డి కి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తన బిఆర్ఎస్ నాయకులతో తన అనుచర గణానితో కలిసి బడంగ్పేట్ కార్పొరేషన్ లో ఉన్న అన్ని పార్క్ స్థలాల్లో ఈ నెల 17న మొక్కలు నాటి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సవాల్ చేశారు. ఒకవేళ బిఆర్ఎస్ నాయకులకు పార్క్ స్థలాల వివరాలు తెలియకపోతే తనని సంప్రదించగలరని తెలిపారు. దాదాపుగా కార్పొరేషన్ లో 150 కు పైగా పార్క్ స్థలాలు ఉన్నాయని కానీ అందులో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, సబితా ఇంద్రారెడ్డి అనుచరులు అన్యాక్రాంతం చేశారని, చివరికి రోడ్లను సైతం కబ్జా చేశారని తెలిపారు. ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్టించుకోవట్లేదని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు కూడా కబ్జాదారులకు తొత్తులుగా పనిచేస్తున్నారని ఆరోపించారు.

ప్రధాని మోదీ పై సీఎం రేవంత్ రెడ్డి చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలన్ శంకర్ రెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 16,(ప్రజా కలం)

ప్రధాని మోదీ పై సీఎం రేవంత్ రెడ్డి చిల్లర వ్యాఖ్యలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలన్ శంకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ బీసీ కాదు 2001 లో గుజరాత్ లో మోదీ గారి కులాన్ని బిసి లో కలపడంతోనే బీసీ అయ్యారని సీఎం రేవంత్ రెడ్డి మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. దేశ ప్రధాని ని అవమాన పరచడం అంటే యావత్ దేశ ప్రజల అందరినీ అవమాన పరచడమే అన్నారు. సీఎం అవగాహన రాహిత్యం తో మాట్లాడుతున్నారని రాష్ట్ర ప్రజల హామీలు చేయక పోవడం , ప్రజలు తీరగ పడడం తో ప్రస్టేషన్ కు గురి అయి ప్రజల దృష్టి మరల్చడానికే అని ఆయన అన్నారు.

మహనీయుల కలలు సహకారం చేసినప్పుడే రాష్ట్రం సుభిక్షం

– మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అంబేద్కర్, జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల ద్వారా, సమాజంలో సమానత్వం, విద్య, మరియు సామాజిక న్యాయం వంటి విలువలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మరియు భారీగా హాజరైన పార్టీలకు అతీతంగా నాయకులు మరియు కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి అభిమానులు భారీగా పాల్గొన్నారు.

మహేశ్వరం, ఫిబ్రవరి 16,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 39 వ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ మదారి సురేఖ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల విగ్రహ స్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో మహనీయుల సేవలను స్మరించుకోవడం మరియు వారి స్ఫూర్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా, డాక్టర్ బాబాసాహెబ్

భగవత్ రవిదాస్ 650 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,ఫిబ్రవరి 16,, (ప్రజా కలం)

భగవత్ రవిదాస్ 650 వ జయంతి సందర్భంగా అత్తాపూర్ లోని సిక్ చౌని వద్ద గల గురుద్వారా సాహెబ్ వద్ద జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పండుగను ఉత్తర భారతదేశంలో, ముఖ్యంగా భారతదేశంలోని పంజాబ్ రాష్ట్రంలో అత్యంత ఆనందంగా జరుపుకుంటారని గురు రవిదాస్ లేదా భగత్ రవిదాస్ ఒక ప్రఖ్యాత సాధువు, ఆయన భక్తి ఉద్యమానికి చేసిన కృషికి ప్రసిద్ధి చెందారు. మనమందరం ఆయన భక్తి సాధనలో ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.